క్లుప్తంగా

టీటీడీ చైర్మన్‌కు అభినందన



టీటీడీ చైర్మన్ భూమనకు అభినందనలు తెలుపుతున్న విప్ కాపు దంపతులు

రాయదుర్గం: టీటీడీ చైర్మన్‌గా ఎంపికైన భూమన కరుణాకర్‌రెడ్డిని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి కాపు భారతి బుధవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా దుర్గంలో ఆలయాల అభివృద్ధిపై చర్చించినట్లు కాపు తెలిపారు. పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వెంకటరమణుడి ఆలయంలో టీటీటీ, దేవదాయశాఖ ద్వారా రూ.4 కోట్లతో ఎస్టిమేట్లు పూర్తయ్యాయని, త్వరలో టెండర్ ప్రక్రియ చేపట్టాల్సి ఉందని టీటీడీ చైర్మన్‌కు వివరించామన్నారు. విషయాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని టీటీడీ చైర్మన్ హామీ ఇచ్చారన్నారు.

సజావుగా మండల మీట్



సమావేశంలో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు

కుందుర్పి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమలమ్మ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రస్తుత ఖరీఫ్‌లో సాగు చేసిన వివిధ పంటలను ఈ–క్రాప్ నమోదు చేయాలని సర్పంచులు అతావుల్లా, మారుతేశ్వరి, ప్రభాకర్ తదితరులు పేర్కొన్నారు. పంటలు సాగు చేసిన రైతులకు బీమా అందేలా చూడాలని వ్యవసాయశాఖ సిబ్బందిని కోరారు. శాశ్వత ట్రాన్స్‌కో ఏఈ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఏఈను నియమించాలని సభ్యులు గంగమ్మ, కవిత తదితరులు కోరారు. సబ్సిడీతో ప్రభుత్వం అందజేస్తున్న ఉలవలను సద్వినియోగం చేసుకోవాలని ఏఓ మహేష్ సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీటీ రాధాస్వామి, వైస్ ఎంపీపీలు బీజప్ప, శ్రీలక్ష్మి, తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ వెంకటనాయుడు, వెటర్నరీ డాక్టర్ ప్రసాద్, సర్పంచులు విజయ్, హనుమంత రాయుడు, జగన్ ఎంపీటీసీలు ఈరన్న, మమత పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వజ్రకరూరు: విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు అందుకోవాలని ఎంఈఓ ఎర్రిస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాగులపాడు గ్రామంలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వాతంత్య్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బాల్యానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బ్రహ్మసముద్రం: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ దాసానాయక్, జెడ్పీటీసీ ప్రభావతి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ పూజా, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సంకల్పం' దృఢంగా ఉండాలి

- క్యాంప్ కమాండర్ అక్షయ్ మాథూర్



ప్రతిభ కనబరిచిన క్యాడెట్‌కు మెడల్ అందిస్తున్న క్యాంప్ కమాండర్

కూడేరు: సంకల్పం దృఢంగా ఉంటే దేన్నైనా సాధించవచ్చని ఎన్‌సీసీ క్యాంప్ కమాండర్ కల్నల్ అక్షయ్ మాథూర్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీ నగర్‌లో 10 రోజుల పాటు సాగిన సీఏటీసీ–4వ ఎన్‌సీసీ శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక క్యాడెట్ జీవిత లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. నంద్యాల, కర్నూల్, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన 417 మంది క్యాడెట్లు, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించండి







మొక్క నాటి నీరు పోస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రారెడ్డి. వజ్రకరూరు: శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి. కంబదూరు: నా భూమి-నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తిమ్మరాజమ్మ

- ఆజాదీకా మహోత్సవ్‌లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. టి. వీరాపురం జెడ్పీఉన్నతపాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీడీఓ కొండయ్య, ఏపీఓ నీరజ, హెచ్‌ఎం ఓబుళేసు తో కలిసి బుధవారం ఆయన మొక్కలు నాటారు. అంతకు మునుపు నా భూమి– నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నేలతల్లికి నమస్కారంలో భాగంగా మొక్కలు నాటి నీరుపోశారు. వీరులకు వందనంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ప్రారంభమైన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఆగస్టు 15తో ముగియనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కణేకల్లు మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మహేష్ , బొమ్మయ్య, వెంకటరామిరెడ్డి, సుధాకర్, మెచ్చిరి చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యల్లమ్మ పాల్గొన్నారు. అలాగే అవులదట్ల, బీఎన్‌హళ్లి, చదం, రేకులకుంట, కెంచానపల్లి, వేపరాళ్ల, పల్లేపల్లి , వడ్రహొన్నూరు గ్రామాల్లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సంబరాలు జరిపారు.

కణేకల్లు: అథ్లెటిక్స్‌లో విజయం సాధించిన పెనకలపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థినీలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి బుధవారం బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. అంతకు ముందు మన భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా అమర వీరుల త్యాగాలకు చిహ్నంగా ఏర్పాటు చేసిన శిలాఫలాకాన్ని ఆయన ఆవిష్కరించారు. హెచ్‌ఎం వేణుగోపాల్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బి.ఎర్రిస్వామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: నా భూమి – నా దేశంలో భాగంగా గోవిందవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం విద్యార్థులతో కలిసి మొక్కలు నాట్టారు. నా భూమి –నా దేశం శిలాఫలకాన్ని ప్రారంభించారు. బీఎస్‌ఎఫ్ మాజీ జవాన్ పరమేశ్వరప్పకు శాలువా, పూలహారంతో సత్కరించారు. జెడ్పీటీసీ నీలవేణి, ఎంపీపీ పద్మ, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ వన్నూరుస్వామి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, యోగేశ్వరరెడ్డి, గాదిలింగ, ఈఓపీఆర్‌డీ విజయమ్మ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: భూపసముద్రం సమీపంలోని చెరువులో అమృత్ సరోవర్ ఉత్సవాలను సర్పంచ్ అనిల్ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, డీఎల్‌డీఓ శంకర్ నా భూమి –నా దేశం శిలాఫలకాన్ని ప్రారంభించారు. జాతీయజెండా ఆవిష్కరణ, మట్టిదీపాలు వెలిగించడంతోపాటు మొక్కలు నాటారు. ఎంపీపీ భవాని, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏపీఓ సురేష్, ఈసీ అంజన్‌కుమార్, టీఏ మల్లికార్జున పాల్గొన్నారు. నేత్రపల్లి, గుమ్మఘట్ట, తాళ్లకెర, రంగసముద్రంలో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలి

వజ్రకరూరు: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలని జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీసీ బాలుర వసతి గృహం వద్ద ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నా భూమి–నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ సీఈఓ మాట్లాడుతూ దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, సర్పంచు మోనాలిసా పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి బుధవారం నా భూమి – నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన వారికి నివాళులర్పించారు.

మహనీయులను స్మరించుకుందాం

కళ్యాణదుర్గం రూరల్: స్వాతంత్య్ర సంగ్రామంలో అసువులు బాసిన ఆనాటి మహనీయులను స్మరించుకుందామని ఎంపీపీ మారుతమ్మ తెలిపారు. గరుడాపురం, భట్టువానిపల్లి, నారాయణపురంలో బుధవారం నా భూమి–నా దేశం కార్యక్రమం జరిగింది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. జేఏసీ కన్వీనర్ ఆంజనేయులు, ఏపీఓ ఓబిరెడ్డి, నాయకులు వెంకటేశులు, ఎంపీటీసీ సతీష్, సర్పంచ్ రామ్మోహన్, డీలర్ ఆంజనేయులు, నాయకులు వెంకటేశులు, శ్రీనివాసులు, మధు, చిన్న ఆంజి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మానవ పనుగడకు చెట్లే ఆధారం అని జెడ్పీటీసీ ప్రభావతి, అధికారులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నా భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ దాసా నాయక్ అధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మొక్కలు నాటి, అమరవీరులకు నివాళులర్పించారు. తహసీల్దార్ బాలకిషన్, ఎంఈఓ కృష్ణా నాయక్, ఇన్‌చార్జ్ ఏపీఓ అవినాష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ పూజ, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

శెట్టూరు: మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని ఎంఈఓ శ్రీధర్, ఏపీఓ రమేష్ అన్నారు. బుధవారం లక్ష్మంపల్లి, చెర్లోపల్లి ఉన్నత పాఠశాలల్లో నా భూమి–నా దేశం కార్యక్రమం జరిగింది. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.

కంబదూరు: విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఎంపీపీ తిమ్మరాజమ్మ, డ్వామా ఏపీడీ రమేష్‌నాయక్ పిలుపునిచ్చారు. నా భూమి–నాదేశం.. నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయం, ములకనూరులోని సచివాలయాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రాజు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, ఏపీఓ ఆలీ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

కంబదూరు: మంత్రి ఉషశ్రీచరణ్ గురువారం మండలంలో పర్యటిస్తారని పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఓబగానిపల్లిలో సచివాలయం, హెల్త్ సెంటర్లను ప్రారంభిస్తారు. 11 గంటలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన కాన్పుల గదితో పాటు 1, 4 గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బెళుగుప్ప: శీర్పి గ్రామ సచివాలయ పరిధిలో గురువారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గుమ్మఘట్ట: కరిసూరయ్యదొడ్డి, అవులపాలయ్యతోట, బంజయ్యనగర్, భూతయ్య నగర్‌లలో గురువారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు.

ఉపాధి పనులపై గ్రామసభలు

శెట్టూరు: సామాజిక తనిఖీలతో ఉపాధి పనుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని సచివాలయాల మండల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెరుగుపాళ్యం, లక్ష్మంపల్లి గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామంలో సంవత్సర కాలంలో జరిగిన ఉపాధి పనులు, బిల్లుల పంపిణీ తదితర వివరాలను చదివి వినిపించారు. పనుల్లో నాణ్యత, కొలతలను పరిశీలించినట్లు ఎస్‌ఆర్పీ లోకేష్ తెలిపారు. ఉపాధిహామీ పనుల్లో జరిగిన అక్రమాలు వెలికితీస్తామన్నారు.

నామినేషన్ల స్వీకరణ

బొమ్మనహాళ్: వార్డు ఎన్నికకు బుధవారం ఒక నామినేషన్ దాఖలైనట్లు ఈఓపీఆర్‌డీ విజయమ్మ తెలిపారు. శ్రీధరఘట్ట–3వ వార్డు స్థానానికి హనుమంతప్ప ఎంపీపీ పద్మ, సర్పంచ్ యోగేశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి నామినేషన్ వేశారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం సురక్షితం

కూడేరు: ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం పొందితే మాతాశిశువు సురక్షితంగా ఉంటారని మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ గర్భిణీలకు సూచించారు. బుధవారం కూడేరులోని పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద గర్భిణీలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 120 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు

వజ్రకరూరు: మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు అందిస్తామని ఏఓ మధుకర్ వెల్లడించారు. బుధవారం వజ్రకరూరులోని వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అలసందులు, ఉలవలు, కొర్రలు, పెసలు తదితర విత్తనాలను రాయితీ అందిస్తుమని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొక్కలు నాటిన సత్యసాయి జిల్లా సభ్యులు



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న సత్యసాయి సమితి జిల్లా సభ్యులు

ఉరవకొండ: మండల పరిధిలోని చిన్నమూస్టురు మోడల్ స్కూల్ వద్ద భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు రామచంద్రమూర్తి మాట్లాడుతూ సత్యసాయి 100వ జయంత్యుత్సవం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థల ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

కమ్యూనిటీ మరుగుదొడ్ల ప్రారంభమెప్పుడో?

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ భారత్ పథకం కింద కమ్యూనిటీ టాయిలెట్ గదులను రూ.6 లక్షల వ్యయంతో రెండింటిని నిర్మించారు. సచివాలయాలు, ఇతర కార్యాలయాలకు పని నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం వీటిని నిర్మించారు. కొన్ని నెలలు గడుస్తున్నా ప్రారంభించకపోవడంతో ఆయా కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఓటర్ల సవరణ ప్రక్రియ పరిశీలన

ఉరవకొండ: పట్టణంలో కొనసాగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారి శంకరయ్య బుధవారం పరిశీలించారు. అంబేడ్కర్‌నగర్‌లో బీఎల్‌ఓలు చేస్తున్న ఇంటింటి ఓటరు పరిశీలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎక్కడా ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, ఎన్నికల సీనియర్ సహాయకులు వంశీకృష్ణలు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ధర్నా

రాయదుర్గంటౌన్: స్థానికసెయింట్ థామస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి రోహిత్‌చందును టీచర్ చితకబాదడని ఆరోపిస్తూ తల్లిదండులతో కలిసి ఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. తక్షణం టీచర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ అధ్యక్షుడు అంజి, ఏఐవైఎఫ్ కార్యదర్శి కొట్రేష్ డిమాండ్ చేశారు.

నేటి నుంచి మొహర్రం

కళ్యాణదుర్గం: మండల పరిధిలోని మానిరేవు గ్రామంలో బుధ, గురువారాల్లో మొహర్రం వేడుకలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం పానకాలు, గురువారం సాయంత్రం జలధిని పురస్కరించుకుని పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రూరల్ ఎస్ఐ సుధాకర్ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

ముగిసిన మొహర్రం

కూడేరు: మండల పరిధిలోని పి.నాగిరెడ్డిపల్లిలో మొహర్రం పండుగ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు జలధి కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. డప్పుల నడుమ పీర్లను సాయంత్రం జలధికి తరలించారు. ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి బందోబస్తును పర్యవేక్షించారు.

వాహనాల వేలం

బొమ్మనహాళ్: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను సెబ్ సీఐ గోపికృష్ణ, ఎస్ఐ శివ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలోబుధవారం వేలం వేశారు. 4 వాహనాలకు రూ.37,760 ఆదాయం వచ్చినట్లు సీఐ తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

బొమ్మనహాళ్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని నేమకల్లు సర్పంచ్ పరమేశ్వర అన్నారు. మండలంలోని నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్డీటీ ఆధ్వర్యంలో పరుగు పందెం, షాట్‌పుట్ క్రీడలు నిర్వహించగా సంజన, శిరిష, అంకిత, నాగవేణి గెలుపొందారు. వీరికి సర్పంచ్ పరమేశ్వర, ఇన్‌చార్జి హెచ్‌ఎం మహబూబ్ బహుమతులు ప్రదానం చేశారు.

నేడు షాపు రూముల వేలం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మున్సిపల్ కూరగాయల షాపింగ్ కాంప్లెక్స్ పైఅంతస్తు భవనంలో ఉన్న 42 షాపు రూములకు గుడ్‌విల్ (తిరిగి వాపసు ఇవ్వబడని) ప్రతిపాదికన గురువారం వేలం పాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల వారు గుడ్‌విల్, సాల్వేన్సీ సర్టిఫికెట్లను సమర్పించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

జోనల్‌స్థాయి క్విజ్‌లో విద్యార్థి ప్రతిభ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శ్రీసరస్వతీ విద్యాపీఠం 5వ తరగతి విద్యార్థి లోకేష్ గణితం క్విజ్‌లో ప్రతిభ కనబరిచాడు. సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో పామిడి కేంద్రంగా ఇటీవల జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో ప్రథమ కనుబరిచి ప్రథమ స్థానం పొందినట్లు పాఠశాల అధ్యక్షుడు పొరాళ్ల ధనార్జున తెలిపారు .

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి



విరుపాపల్లిలో సంక్షేమల లబ్ధిని తెలియేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి , మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కణేకల్లు: అర్హుందరికీ సంక్షేమ పథకాలందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పెనకలపాడులో బుధవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం ' కార్యక్రమం జరిగింది. బీఎస్‌ఆర్ సోదరుడు ఎర్రిస్వామిరెడ్డి, సర్పంచు రామాంజినేయులు, ఉప సర్పంచు అనిల్‌కుమార్, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, మాజీ సర్పంచు తిమ్మారెడ్డితో కలిసి విప్ ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా విప్ కాపు మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎంగా జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ హయాంలో అన్ని పథకాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలకే లభించేవన్నారు. అర్హులైన వారు జన్మభూమి కమిటీలకు లంచాలిచ్చి పథకాలు పొందాల్సిన దౌర్భగ్య పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడా సమస్య లేదు... టీడీపీ వాళ్లెనా సరే అర్హత ఉంటే చాలు తమ ప్రభుత్వం వారికి రావల్సిన పథకాలన్నీ అందిస్తోందన్నారు. రాబోవు ఎన్నికల తర్వాత తుప్పునాయుడు, పప్పునాయుడు, దత్తపుత్రుడు అడ్రస్ లేకుండా పోతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బోయ సుంకన్న, మల్లికార్జున, ఆనంద్‌రెడ్డి, గుండ్లపల్లి ఎర్రిస్వామి, ముత్యాలరెడ్డి, శివారెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, బోయ ప్రసాద్, హనుమంతరాయుడు, పెన్నోబలేసు, సర్పంచులు ఫణీంద్రగౌడ్, భాస్కర్‌రెడ్డి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలను అందిస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని విరుపాపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఉమాపతి, మండల బూత్ కమిటీ కన్వీనర్ మచ్చన్న, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే విశ్వకు స్వాగతం పలికారు. గ్రామంలోని మహిళా సంఘాలు సభ్యులు వైకేపీ సిబ్బంది మాజీ ఎమ్మెల్యేతో కలసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లబ్ధిని వివరిస్తూనే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నెలాఖరులో ముగింపు సభ

విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం చివరి దశకు చేరుకుందన్నారు. ఈనెల చివరిలో ముగింపు సభను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలను అందించినట్లు పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచి పేదరికం తగ్గుముఖం పట్టించారన్నారు. ప్రతిపక్ష టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తమ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపై తిరగబడే విధంగా చేస్తుండటం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాజెక్టుల కల్పనకు కట్టుబడి ఉండి పునరావాస ప్యాకేజీలను అందిస్తోందన్నారు. ఇటీవల కళ్యాణదుర్గానికి వచ్చిన సీఎం బీటీ ప్రాజెక్టుకు రూ.208 కోట్లు మంజూరు చేశారని, ప్రస్తుతం రైతుల బ్యాంకు ఖాతాలకు భూముల పరిహారం జమ అవుతోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎంపీటీసీ ప్రసాద్, బెళుగుప్ప సర్పంచ్ సాలిబాయి, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ చౌడప్ప, పీసీ కమిటీ చైర్మన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించాలి



రాకెట్లలో పొలంబడి నిర్వహిస్తున్న ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్

ఉరవకొండ: ప్రత్యామ్నాయ పంటల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని ఉరవకొండ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పద్మజ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో పొలంబడి క్షేత్రంలో గ్రామ రైతు పోతప్ప పొలంలో వ్యవసాయ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏఓ శుభకర్‌తో కలిసి ఏడీఏ పద్మజ రైతులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం గ్రామ పంచాయతీలో 8వ వార్డు సభ్యుని ఎన్నికకు సంబంధించి ఒక నామినేషన్ దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సదాశివ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో గూళ్యపాళ్యం గ్రామానికి చెందిన ఎం.గోవిందరాజు అనే వ్యక్తి నామినేషన వేసినట్లు తెలిపారు.

సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోండి



రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి వరప్రసాద్‌రావు

రాయదుర్గం: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించే నియోజకవర్గం సమీక్షకు అధికారులంతా శాఖల వారీగా సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. సీఎండీఐసీ నాగరాజురావు, తహసీల్దార్ మారుతితో కలసి బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా ఈ నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు, సీడీపీఓ ప్రభావతి, ఎంఈఓ–2 వెంకటరమేష్, సూపరింటెండెంట్ చిక్కన్న, ఎంఈఓ–2 వెంకటరమేష్ పాల్గొన్నారు.

ఏపీఐఐసీ ద్వారా ఎంఎస్‌ఎంటీ పార్క్ ఏర్పాటు

రాయదుర్గం మండలం వేపరాళ్ల క్రాస్ సమీపాన ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంటీ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని జోనల్ మేనేజర్ వరప్రసాద్‌రావు తెలిపారు. ఇందుకు సంబంధించిన 130 ఎకరాల భూమి కూడా సేకరించి సిద్ధంగా ఉంచామన్నారు. త్వరలో పనులు మొదలుపెట్టేలా కృషి చేస్తామన్నారు.

చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు కాలవ రాజకీయం



పంపింగ్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గంటౌన్: టీడీపీ అధికారంలో ఉన్న రోజుల్లో మంత్రిగా కాలవ శ్రీనివాసులు రాయదుర్గం ప్రజలకు మంచి చేయలేదని, ఇప్పుడు ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు నీచ రాజకీయాలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. పట్టణానికి మంచినీటిని అందించే డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హెచ్చెల్సీ శాశ్వత తాగునీటి పథకం కింద కణేకల్లులోని సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుకు హెచ్చెల్సీ నుంచి తుంగభద్ర జలాల పంపింగ్‌ను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కౌన్సిలర్లు, డీఈ సురేష్‌తో కలిసి గంగపూజ చేసి లాంఛనంగా ప్రారంభించారు. రాయదుర్గానికి, మున్సిపాలిటీకి ఎవరు మంచి చేస్తున్నారనే విషయం ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. కౌన్సిలర్లు గౌని లావణ్య, భీమనపల్లి నాగవేణి, శ్రీలక్ష్మీ, పద్మజ, సాబిరాబీ, నసీమా, గోవిందరాజులు, డిష్ గోవిందు, పెద్ద వన్నూరుస్వామి, పైతోట సంజీవప్ప, శ్రీనివాసరెడ్డి, చన్నవీరస్వామి, బనాపురం మంజునాథ, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు, వైఎస్సార్ సీపీ నేతలు రాజగోపాల్‌రెడ్డి, చిక్కణ్ణ, కాంట్రాక్టర్లు నేత్రపల్లి కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.